తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
బుధవారం
26.02.2025 | పేజీలు : 08
Follow :



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి):శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా త్రాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్ లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న సామాగ్రినీ, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. బుధవారం మెటీరియల్ పంపిణీ చేయనున్న వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన

మిగతా 2లో..

# మితిమీరుతున్న ఆగడాలు!




- జుక్కల్ ఎమ్మెల్యేను పరేషాన్ చేస్తున్న సొంత క్యాడర్
- ఇల్లు పూర్తికాకుండానే ఇంటినెంబర్ ఇవ్వాలని ఒత్తిడి
- మద్నూర్ మండల యూత్ కాంగ్రెస్ ఓ నాయకుడి నిర్వాకం

*గత కొన్ని నెలలుగా జుక్కల్ నియోజకవర్గ పరిస్థితి అయోమయ స్థితిలో ఉంది. పెద్ద ఎత్తున పేకాట స్థావరాలు కొనసాగడం, అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం రవాణా వంటి సమస్యలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి. కొత్తగా రాజకీయాల్లోకి అడు గు పెట్టిన తోట లక్ష్మి కాంతారావుకు జనం నుంచి ఆశిర్వాదం లభించినా, సొంత పార్టీకి చెందిన వారే అదికూడా దగ్గర మనుషులే తప్పుదోవ పట్టిస్తున్నారు.*

**బిచ్కుంద, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**:2022 నవంబర్ నెలలో జరిగిన భారత్ జోడో యాత్రలో పూర్తి రాజకీయాలకు దగ్గరైన తోట లక్ష్మి కాంతారావుకు ఎన్నికల కంటే ముందు ప్రతిపక్షాల కంటే కాంగ్రెస్ పార్టీ వారే నానా అవస్థలకు గురి చేశారు. టికెట్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాంకే కెటాయించాలని లేని యెడల అందరం ఏకమై కాంగ్రెస్ పార్టీ గెవవకుండా చేసి చూపిస్తామని కొందరు బహిరం గంగానే సవాళ్లు విసిరారు. వీడియోలు చేసి వైరల్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ ఉన్న జుక్కల్ నియోజకవర్గ టికెట్ తోట లక్ష్మి కాంతారావు అయ్య జాగీరు కాదని, తోట లక్ష్మి కాంతారావు ఎస్సీ కాదు బీసీ అని, ఏం మొఖం పెట్టుకొని టికెట్ అడుగుతారని ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకు గంభీరంగా ప్రశ్నించారు. తోట లక్ష్మి కాంతారావుకు ఎమ్మెల్యే టికెట్ కెటాయిస్తే మూకుమ్మడిగా రాజినామా లు చేస్తామని పెద్దఎత్తున ప్రచారం చేశారు. కాగా తోట లక్ష్మి కాంతారావు మాత్రం వెనుకబడి ఉన్న జుక్కల్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయడానికి సన్నాహాలు చేసీ,

మిగతా 2లో..





## వేములవాడ రాజన్నకు పట్టువస్త్రాలు

### సమర్పించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది

**వేములవాడ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన తెలంగాణ రాష్ట్రమంత సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మహాశివరాత్రి పర్వదినాన ప్రభుత్వం పక్షాన మంత్రి పొన్నంప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సతీసమేతంగా దేవాలయంలో శివుడికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శివుని ఒకటే కోరుతున్నాం దైవాశీర్వచనం కావాలని కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగి ప్రజలంతా సుఖసంతోషాలతో మంచి వర్షాలు పాడిపంటలతో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆ భగవంతుడిని కోరుకున్న నని అన్నారు.శివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుందిన వేములవాడ డెవలప్మెంట్ అథారిటీ ఉన్న దృశ్య శాశ్వత పాలకవర్గం లేనప్పటికీ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని ఉత్సవ కమిటీ వేయడం జరిగింది పాలక కమిటీ అధికారుల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులందరూ కలిసి వచ్చేటువంటి లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు .వచ్చిన భక్తులకు దర్శనం అయ్యే విధంగా శివరాత్రి పర్వదినాన ఉపవాసంతో ఉంటారు ప్రజలు కూడా

మిగతా 2లో..

# ప్రసన్న వైపే గెలుపు ప్రవాహం



## అన్ని సమీకరణాలు హరికృష్ణకు అనుకూలం

## ఉద్యోగ, నిరుద్యోగవర్గాల నుంచి అనూహ్య స్పందన

**కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నిక చివరి అంకానికి చేరుకుంది. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తోన్న ప్రసన్న హరికృష్ణను అడ్డుకొనేందుకు ఇప్పటికే ఏడుగురు మంత్రులు నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మకాం వేయగా.. అది చాలదన్నట్లు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కోసం ప్రచార రంగంలోకి దిగడంతో పొలిటికల్ హీట్ మరింత పెరిగింది. ఇక బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కోసం ఇద్దరు కేంద్ర మంత్రులు, నలుగురు ఎంపీలు ప్రచారం చేస్తున్నా మెదక్ జిల్లా మినహా మిగతా నాలుగు జిల్లాల్లో ఎక్కడా ఆయన ప్రభావం చూపించడంలేదు. ఇక అన్ని సమీకరణాలను పరిగణలోనికి తీసుకుంటే అన్ని దారులు ప్రసన్న హరికృష్ణ గెలుపువైపే చూపిస్తున్నా యనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ వాదం ఎన్నడూ లేనంత ఉధృతంగా నడుస్తోంది. బీసీవాదం విజయవంతమవ్వాలంటే.. కేవలం బీసీ అభ్యర్థియైన ప్రసన్న హరికృష్ణ గెలుపుతోనే సాధ్యమనే అంశం బలంగా వినిపిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రసన్న హరికృష్ణ గెలుపు బీసీవాదానికి రిఫరెండంలా మారింది. ఒకవేళ ప్రసన్న హరికృష్ణ ఓడిపోతే.. ఇక బీసీవాదమే లేదనే ప్రచారం వచ్చే అవకాశం ఉండటంతో ఎన్నడూ లేనంతగా బీసీల్లోని అన్ని కులాలు ఒక్కతాటిపైకి వచ్చి ప్రసన్న హరికృష్ణ గెలుపుకు కృషిచేస్తున్నాయి. ప్రసన్న హరికృష్ణ బీఎస్పీ టిక్కెట్ పై పోటీ చేస్తుండటంతో.. దళిత, గిరిజన వర్గాలన్నీ ఏకమై ఆయన గెలుపుకు కృషిచేస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఉమ్మడి నాలుగు జిల్లాల్లోని బీఎస్పీ క్యాడర్, బామ్ సెఫ్ ఉద్యోగసంఘాలు ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. సాధారణంగా దళిత, గిరిజనుల్లో పట్టభద్రులు ఎక్కువగా ఉండటం వారందరూ ప్రసన్నహరికృష్ణ వైపు మొగ్గుచూపుతుండటం విశేషం.

**మైనారిటీ ఓట్లు గంపగుత్తగా..**

ఎస్సీ వర్గీకరణ వల్ల.. ఇన్నాళ్లూ కాంగ్రెస్ కు పూర్తి మద్దతుగా ఉన్న మాలలు, ప్రస్తుతం తీవ్ర వ్యతిరేకులుగా మారారు. ఈ ప్రభావం కాంగ్రెస్ పై భారీగానే పడే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు అవ్వడంతో ఆ వర్గానికి చెందిన ఓట్లు చీలనున్నాయి. మైనారిటీ పట్టభద్రుల ఓట్లు ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో సుమారు 40వేలకు పైగానే ఉంటాయి. గతంలో ఇవి కాంగ్రెస్ కు పడేవి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటినా ఇప్పటికీ మైనారిటీలకు మంత్రిపదవి ఇవ్వకపోవడం, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ ఆలీని పూర్తిగా విస్మరించడం కాంగ్రెస్ కు మైనస్ గా మారింది. దీంతో ఈసారి మైనారిటీ ఓట్లు గంపగుత్తగా బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ వైపు షిఫ్ట్ అయ్యాయి.

**నిరుద్యోగులతో ప్రతినిత్యం సాన్నిహిత్యం**

కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి, బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి నిరుద్యోగులతో ఎలాంటి సంబంధం లేదు. వారి సమస్యలపై ఎలాంటి అవగాహన లేదు. హరికృష్ణ మాత్రం గత 17 సంవత్సరాలుగా నిరుద్యోగులతో నిరంతరం టచ్ లో ఉన్నారు. జాబ్ కాలెండర్, పోస్టుల పెంపు మొదలైన అంశాల్లో నిరుద్యోగులకు అండగా ఉన్నారు. విన్నర్స్ పబ్లికేషన్స్ ద్వారా ప్రతీ పోటీ పరీక్షల అభ్యర్థికి ఆయన సుపరిచితం. విన్నర్స్ ఆన్ లైన్ యాప్ ద్వారా తెలంగాణాలో సుమారు 5లక్షల మంది విద్యార్థులకు గ్రూప్స్, పోలీస్, టీచర్ జాబ్స్, ఆర్.ఆర్. బీ, బ్యాంకింగ్ మొదలైన అన్ని పోటీ పరీక్షలకు ఉచితంగా

మిగతా 2లో..



## పేదల కష్టాలు తెలిసిన మేధావిని ఎన్నికల్లో గెలిపించండి

**తీన్మార్ మల్లన్నటీం జిల్లాధ్యక్షుడు స్వామి**

పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : మెదక్, అదిలాబాద్, నిజామబాద్, కరీంనగర్ పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేదల కష్టాలు తెలిసిన అభ్యర్థిని గెలిపించాలని తీన్మార్ మల్లన్నటీం పెద్దపల్లి జిల్లాధ్యక్షుడు గుండవేణ స్వామి కోరారు. జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, పేదవర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడిగా, మేధావిగా, బహుజన బిడ్డగా, 19యేళ్ళ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలి నిరుద్యోగుల సమస్యను శాసనమండలిలో బలంగా వినిపించగల ప్రసన్న హరిక్రిష్ణకు తాము మద్దతునిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం, మెరుగైన విద్యావిధానం కోసం, బడ్జెట్ కేటాయించేలా పోరాటం చేయగల శక్తి హరిక్రిష్ణకు ఉందన్నారు. విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ, ఆస్తులు సంపాదించుకోడానికి విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని స్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు నుంపెల్లి శీవదాస్ పాల్గొన్నారు.

## మానవ ప్రగతికి మూలం సైన్స్



**రాయికల్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మానవ ప్రగతికి మూలం సైన్స్ అని, విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తి కనబరచటం ద్వారా నేటి బాలలే భావి శాస్త్రవేత్తలుగాఎదుగుతారు అని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారిని అభినందించారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ పిల్లలలో సైన్స్ ద్వారా అన్వేషణ దృక్పథం పెంపొందుతుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మానస, ప్రధానో పాధ్యాయులు అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



**ముత్తారం ఫిబ్రవరి 11(జనంసాక్షి):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, మచ్చుపేట, ముత్తారం గ్రామాలలోని ఎరువులు, పుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అనూష కలసి అకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎరువుల నిల్వలు, పురుగుమందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎవరైనా డీలర్లు అనుమతులు లేని పురుగు మందులు గానీ ఎరువులు అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పురుగు మందులు అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకొని కచ్చితంగా తగు రసీదులు పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఆకస్మిక తనిఖీలు మరిన్ని ఉంటాయని బాధ్యులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# మార్చి 20లోపు రోడ్లు, డ్రైన్ పనులు పూర్తి చేయాలి

**- టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి..**

**- రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన రోడ్డు, డ్రైయిన్ అభివృద్ధి పనులు మార్చి 20 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి విస్తృతంగా పర్యటించారు .టి.యూ. ఎఫ్.ఐ.డి.సి క్రింద రామగుండం నగరంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రైయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం అడ్డగుంటపల్లె లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు.. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు..



రామగుండం(జనంసాక్షి): పర్యాటకులను ఆకర్షించేలా కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. కుందనపల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను, వృక్ష సంపదను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్బన్ ఫారెస్ట్ పార్కు సంబంధించిన గేట్ ఆర్చ్, వాకింగ్ ట్రాక్ పనులను పూర్తిచేయాలని అన్నారు జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ అధికారి శివయ్య, ఫారెస్ట్ రేంజ్ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నరేందర్ రెడ్డి కి మద్దతుగా పెద్దపల్లి అడ్వొకెట్స్ ప్రైవేట్ టీచర్లు

**పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు**

పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పెద్దపల్లి అద్వకెట్లతో మరియు ప్రైవేట్ టీచర్ల పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రజలందరూ కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించిన పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంట విజయరమణ రావు.పట్టభద్రులు అందరూ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అడ్వొకెట్లు, టీచర్లు, పట్టభద్రులు మరియు గోపగాని సారయ్య గౌడ్, ఎండీ మస్రత్, ఉప్పు తాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూగిళ్ల మల్లన్న మరియు మధర్ థెరిస్సా కాలేజీ యాజమాన్యం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రం పరిశీలన

**ముత్తారం ఫిబ్రవరి 25(జనంసాక్షి):** ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను డిఆర్డివో,డి జి ఆర్ వో కళిందిని మంగళవారం రోజున శుక్రవారం పరిశీలించారు. నిజామాబాద్ ,కరీంనగర్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలోని శాసనమండలి ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, ర్యాంప్, టాయిలెట్స్ తదితర వసతులను కల్పించాలన్నారు.ఏలాంటి అవాతరాలు లేకుండా ఎన్నికలను సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మ, సీసీలు రాజ్యలక్ష్మి,తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ బత్తుల అంజయ్య , పంచాయతీ కార్యదర్శి నరేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి(జనంసాక్షి) : మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ సలేంద్ర రాములు, కొయ్యడ సతీష్ ,ముత్యం లక్ష్మణ్ గౌడ్, ఉత్కము ప్రదీప్, బొంకూరి సంపత్, లవన్ కుమార్, కొయ్యడ శ్రీనివాస్ పెగడ అంజయ్య, బుర్ర నరేష్,ప్రశాంత్ ,బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని దాసరి మనోహర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## 'ప్రసన్న'వైపే గెలుపు ప్రవాహం..

అన్ లైన్ క్లాసులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్కో విద్యార్థికి సుమారు పదివేలు ఫీజు వేసుకున్నా, మొత్తం ఐదు లక్షల మందికిగాను.. సుమారు 500కోట్ల రూపాయల విలువ చేసే సహాయం ప్రసన్న హరికృష్ణ చేసినట్లు లెక్క. ఈ అంశంలో వేలకోట్ల రూపాయలు వెనుకేసిన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రసన్న హరికృష్ణ దరిదాపుల్లోకి కూడా లేరు.

**వారే పెద్ద సైన్యంలా..**

అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పరిధిలో జూనియర్ లెక్చరర్ గా, అసిస్టెంట్ ప్రొఫెసర్ గా గత 17సంవత్సరాలుగా ప్రసన్న హరికృష్ణ విధులు నిర్వహించారు. దీంతో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ సంఘాలతో ఆయనకు అన్నిహిత సంబంధాలున్నాయి. అన్నిటికంటే పోటీ పరీక్షల నిపుణుడిగా ఉంటడం వల్ల ఈ నాలుగు జిల్లాల పరిధిలో ఇప్పటికే వేలమంది విద్యార్థులను ప్రసన్న హరికృష్ణ ఉద్యోగులుగా తీర్చిదిద్దారు. ఇప్పుడు వారే పెద్ద సైన్యంలా ప్రసన్న హరికృష్ణ వెంట నిలుచున్నారు.

**ఓటర్ ఎన్ రోల్ మెంట్**

ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో మొత్తం 3 లక్షల 40వేలకు పైగా ఓటర్లు ఉంటే సుమారు లక్షా 53వేల మంది పట్టభద్రుల ఓటర్లను ప్రసన్న హరికృష్ణ తన టీంతో ఎన్ రోల్ చేయించారు. పార్టీలకు అతీతంగా ప్రస్తుతం వారంతా ప్రసన్నహరికృష్ణ గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

## వేములవాడ రాజన్నకు పట్టువస్త్రాలు

సహకరించాలి, వేములవాడ శివుడు అంటే తెలంగాణలోనే కాక ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర చత్తీస్గడ్ కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తారు ,మహాశివరాత్రి సందర్భంగా రాజరాజేశ్వరూడి ఆశీస్సులు ఉండాలని వేడుకుంటున్న ముఖ్యమంత్రి మంత్రులు ఇక్కడికి వచ్చి ఆలయ అభివృద్ధికి కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నాం వచ్చే శివరాత్రి వరకు ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేసేలా శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## మితిమీరుతున్నఆగడాలు..!

ప్రణాళికలు చేసి అతికొద్ది రోజుల్లోనే అసలు సిసలయిన కాంగ్రెస్ పార్టీ క్యాడర్ సహాయంతో జనాల్లో అభినందనలు పొంది జనాల ఆశిర్వాదంతో ఎమ్మెల్యే ఎన్నికల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యే హన్మంత్ షిండేపై సుమారు 1200 ఓట్లతో విజయం సాధించారు. గెలుపొందిన వెనువెంటనే తిట్టరాని తిట్లు తిట్టి దగ్గరై ఎమ్మెల్యేకు తెలవకుండానే పేకాట స్థావరాలు, అక్రమ ఇసుక రవాణా అక్రమ మొరం రవాణా చేశారు. కొద్దిగా లేట్ గా తెలుసుకున్న ఎమ్మెల్యే వీటిపై కట్టడి చేశారు. తాజాగా మద్నూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడొకరు జుక్కల్ మండలంలోని ఓ గ్రామంలో ఇంటి నిర్మాణం గాకుండానే ఇంటి నెంబర్ కేటాయించాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఒత్తిడికి గురిచేస్తున్నాడని తెలుస్తోంది. ఈ ఒత్తిడిని తట్టుకోలేక సదరు ఆ కార్యదర్శి తన ఉద్యోగానికి కొన్ని రోజులు సెలవు పెట్టినట్టు చర్చ సాగుతోంది. ఇంతటితో ఆగకుండా మద్నూర్ మండలానికి చెందినవాడు జుక్కల్ మండలంలో తన ఆగడాలు సృష్టిస్తున్నట్టు సంబంధిత అధికారులు మొర పెట్టుకుంటున్నారు. వెంటనే ఆ గ్రామ పంచాయతీకి ఇంచార్జ్ కార్యదర్శికి ఎవరికైనా కేటాయించండి అని హుకుం జారీ చేయడం విడ్డూరంగా ఉంది. ఏదిఏమైనా అధికారులు చట్టాలకనుగుణంగా పనిచేయాలని జనాలు కోరుతున్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

అధికారి మసూద్ అహ్మద్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో జరుగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని కలెక్టర్ తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ(జనంసాక్షి):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రభుత్వ విప్ చర్చించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు.గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలన్నారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



వేములవాడ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి)అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ప్రశంసనీయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ వాసవి సేవా సమితి, మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

## ఆదాయపు పన్ను ప్రణాళికలపై అవగాహనా..

గోదావరిఖని, జనంసాక్షి: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయ సమావేశహాలులో ఆదాయపు పన్ను ప్రణాళికలపై అవగాహనా..ఐసిఐసిఐ బ్యాంక్ ట్యాక్స్ ప్లానింగ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా యస్.ఓ.టు జిఎం గోపాల్‌సింగ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు ప్లానింగ్ ఏవిధంగా చేసుకోవాలో తెలిపారు. ఉద్యోగులు ఏదైనా లోన్స్/వ్యక్తిగత లోన్స్, హౌసింగ్ లోన్స్, ఎడ్యుకేషన్‌లోన్స్ ఇతర లోన్స్ తీసుకున్నప్పుడు దానిని ట్యాక్స్ నుండి మినహాయిపు పొందటానికి చేపట్టవలసిన ప్రణాళికలు తెలిపారు.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్‌లను అనుసరించి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి జీతం ఆదాయంపై పన్ను మినహాయింపులను పాత పన్ను/కొత్త పన్ను విధానంలో భేదాలను వివరించారు. పాత ఆదాయపన్ను స్లాబ్..నూతన ఆదాయపన్ను స్లాబ్‌ల గురించి వివరించారు. జిఎం గోపాల్ సింగ్, డిజియం కిరణ్‌బాబు, డిజియం ధనలక్ష్మిభాయి, సీనియర్ పిఒ హనుమంతరావు, సారంగపాణి, ఐసిఐసిఐ బ్యాంక్ జోనల్ హెడ్ సతీష్‌పాల్‌రెడ్డి, రీజియనల్ హెడ్ రవీందర్‌రావు, బ్రాంచ్ మేనేజర్ హుస్సేన్, సి.ఎ.రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.







## సామ్రాజ్యవాదుల సేవలో తరిస్తున్నారు

### అరుణోదయ రాష్ట్ర నాయకురాలు విమలక్క..

**గోదావరిఖని, జనంసాక్షి:** దేశంలో కొనసాగుతున్న కుల అర్ధవలస..అర్ధ భూస్వామ్య వ్యవస్థ తీవ్రమైన ఆర్థిక..సామాజిక.. సాంస్కృతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని..ఇది రోజురోజుకు తీవ్రమవుతున్నదని. .ఫలితంగా నిరుద్యోగం, అధిక ధరలు,పేదరికం తీవ్రంగా పెరుగుతున్నదని అరుణోదయ రాష్ట్ర నాయకురాలు విమలక్క అన్నారు.ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర ముఖ్యుల సమావేశం గోదావరిఖని ఆఫీసులో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విమలక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశీ సామ్రాజ్యవాద సేవలో దళారీ పాలకులు, దేశాన్ని..దేశ సంపదను తెగ నమ్ముతున్నారని, ఢిల్లీ పీఠం ఎక్కి గత 11 సంవత్సరాలుగా రాజ్యమేలుతున్న ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి మనువాద ఫాసిస్టు మోడీ, షా, భగవత్ త్రిమూర్తుల పాలకులు..దేశభక్తి సంస్కృతికి..జాతీయవాదం పేరిట మనువాద ఫాసిజాన్ని దేశ ప్రజలపై రుద్దుతున్నారని పేర్కొన్నారు. దేశాన్ని హిందుత్వ దేశంగా చాటుతూ ముస్లిం, మైనార్టీలను ఇతరులను దేశానికి శత్రువులని, మనం దక్కాలంటే మైనార్టీలను లొంగదీయాలని, లేదా దేశం నుండి తరిమేయాలని, లేదా కబరస్థాన్‌కు పంపాలని ఉన్మాదాన్ని రెచ్చగొట్టి రక్తపాతం సృష్టిస్తున్నారన్నారు. సామ్రాజ్యవాద సంక్షోభం రోజురోజుకు తీవ్రంకావడంతో భారాన్ని మూడవ ప్రపంచ దేశాలపై, అభివృద్ధి చెందిన శ్రామికులు, ఉద్యోగులపై నెట్టటానికి అదేపనిగా కార్పోరేట్లు పూనుకుంటున్నాయన్నారు.అందులో భాగంగానే దేశ సంపదను, ఖనిజాలను, అడవులను, భూములను, నీటిని కూడా కాజేయటానికి కార్పోరేట్లు పూనుకుంటున్నాయని విమలక్క పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ దేశం అమ్మకం- కార్పొరేట్ల దురాక్రమములను వ్యతిరేకిస్తూ మార్చి 8 నుండి ప్రతి మండల, కేంద్రం నుండి జిల్లా, రాష్ట్ర నిరసన ధర్నాలను చేపట్టాలని పిలుపునిస్తున్నామన్నారు. భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని సంఘటిత..సంఘటిత కార్మిక వర్గానికి పోరాటాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఏఐఎఫ్‌టీయూ నాయకులు ఏం.రాయమల్లు, టి.రత్నకుమార్, జి.రాములు, యం.పోచమల్లు,ఎం రామస్వామి, పి.రామస్వామి, బి. యాకయ్య, అరుణోదయ నాయకులు పల్లె లింగయ్య, జనగాం చిన్నయ్య, సిహెచ్ యాకూబ్, మల్లేశం, గొల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### మహా జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**వేములవాడ(జనంసాక్షి)** రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు.వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

**ట్రాఫిక్ పాయింట్స్, పార్కింగ్ సందర్శించిన ఎస్పీ**

మహాశివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని ఆయా ప్రాంతల్లో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను,దర్శన ప్రదేశాలు,ధర్మగుండం,శివర్చన జరుగు ప్రదేశం,క్యూ లైన్స్ ,గర్భగుడి పరిసర ప్రాంతాలు పరిశీలించి ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బంది కి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పలు సూచనలు సలహాలు చేశారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ రాజు,అధికారులు,సిబ్బంది ఉన్నారు.



## 'పల్లవి'లో ముందస్తు జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి (జనంసాక్షి) :** విద్యార్థుల్లో అంతర్లీనమై ఉన్న సృజనాత్మకతను వెలికితీసి,పాఠశాల స్థాయి నుండే ప్రయోగాలు చేసేలా చూడాల్సినది ఉపాధ్యాయులే, పల్లవి మోడల్ స్కూల్ ముందస్తు జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలలో జిల్లా సైన్స్ అధికారి బి. రవినందన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం,పరిశీలనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని అన్నారు. పెద్దపల్లి మండలంలోని నిమ్మనపల్లి పల్లవి మోడల్ స్కూల్ లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవంను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ముందస్తు వైజ్ఞానిక ప్రదర్శనను డి.ఎస్.ఓ పారంభించి ప్రసంగించారు.పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి మాట్లాడుతూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున నాణ్యమైన ప్రాజెక్టులు,నమూనాలతో పాల్గొని రాణించాలని సూచించారు. జిల్లా,రాష్ట్ర స్థాయి ప్రదర్శనలలో ప్రతిభ చూపాలంటే మొదట పాఠశాల స్థాయిలో భయం,బెరుకు లేకుండా పాల్గొని విజేతలుగా రాణించాలన్నారు.పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు వాణి,ఉపాధ్యాయులు వేదశ్రీ,స్వేత, సరిత,హారిక,శారద,సంతోష్,ప్రశాంత్, అన్వర్, పెద్ద ఎత్తున తల్లిదండ్రులు ఈ ప్రదర్శనను తిలకించారు.అంతకుముందు పాఠశాలలోని అన్నీ తరగతుల విద్యార్థులు భౌతిక,రసాయన,జీవ,గణిత, సాంఘిక శాస్త్రంల ప్రధాన ఇతివృత్తాలతో తరగతుల వారీగా ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది.





## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : కుటుంబం, దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మహిళా సాధికారత పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 తేదీ వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. కుటుంబం అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని అన్నారు. మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళల చేతిలో సంపద ఉంటేనే పొదుపు అధికంగా ఉంటుందని, ఆర్థిక ప్రగతికి పొదుపు చాలా కీలకమని, ప్రతి ఒక్కరు పొదుపు అలవర్చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాసులపల్లి రైతుకు ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారం అవార్డు



**పెద్దపల్లి(జనంసాక్షి):** కాసులపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్రం మల్లారెడ్డి కి వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల రంగంలో ఆయన చేసిన గణనీయమైన కృషికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ 2024-25 సంవత్సరానికి గానికి వినూత్నమైన రైతు (ఇన్నోవేటివ్ ఫార్మర్) పురస్కారం అందించడం జరిగింది.ఫిబ్రవరి 22 తేదీన ఢిల్లీ లోని పూస కృషి విజ్ఞాన మేళ లో భారత వ్యవసాయ పరిశోధన సంస్థ,ఢిల్లీ డైరెక్టర్ శ్రీనివాస రావు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం జరిగింది.ఈ పురస్కారం అందుకున్నందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు అధికారులు మల్లారెడ్డి కి అభినందనలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

గోదావరిఖని, జనంసాక్షి: స్థానిక మార్కండేయకాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో చైతన్య హైస్కూల్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం నిర్వహించారు.20 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.చైతన్య హైస్కూల్ 10వ తరగతి రూంలో కాసేపు సరదా గా గడిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అనంతరం సహపంక్తి బోజన చేశారు. విద్యార్థులు ఆటలు ఆడి పాటలు పాడి సరదాగా గడిపారు.ప్రధానోపాధ్యాయులు శ్రవణ్, విజయ, ఉపాధ్యాయులు మల్లేష్. సత్యం, రాంరెడ్డి, మల్లేష్, ప్రకాష్, శ్రీధర్, సతీష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# మంథనిలో సునీల్ రెడ్డి ప్రచారం

మంథని(జనంసాక్షి) ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలకే పట్టం కట్టాలని మంథని పట్టణం లో బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ నాయకులు చల్ల నారాయణ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి మంథని అసెంబ్లీ ఎంఎల్సీ ఎన్నికల ప్రభారీ నీలకంఠం పాండు ,ఎంఎల్సీ అసెంబ్లీ కన్వీనర్ బిరుదు గట్టయ్య ,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,మంథని పట్టణ ,మండల అధ్యక్షులు సంతోష్ ,రాజేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదాశివ్ , కమన్పూర్ మండల ఇంచార్జి చిలువేరి సతీష్ సీనియర్ నాయకులు సామల అశోక్ , నరమల్ల కృష్ణ, లక్ష్మణ్, ఎడ్ల సాగర్ ,శ్రవణ్ ,సత్యం,అయింటి మల్లేష్ ,మహేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా పటిష్ట బందోబస్తు



తంగళ్ళపల్లి(జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ పట్టబద్రుల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజనన్నారు. సిరిసిల్ల ,తంగళ్ళపల్లి ,చందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రత చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163 బి.ఎన్ ఎస్. ఎస్ యాక్ట్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100 మిటర్లు, 200 మిటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన గొడవలు సృష్టించాలని చూసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఆయన వెంట సిఐల కృష్ణ, రూరల్ సిఐ మొగిలి ,చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నరేందర్ రెడ్డి ని ఎమ్మెల్సీగా గెలిపించండి

ఎలిగేడు(జనంసాక్షి): ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు కోరారు. ఎలిగేడు మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పట్టభద్రులను కలిసి అభివృద్ధి సంక్షేమం ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కిమొదటి ప్రాధాన్యత ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి డైరెక్టర్ తాటి పెల్లి రమేష్ బాబు మాజీ ఉపసర్పంచ్ కోరు కంటి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు అమ్ముల రాయమల్లు ,రమేష్ శ్రీకాంత్ ,మామిడాల రమేష్ ,నరహరి రాజిరెడ్డి, కట్ల తిరుపతి ,ప్రకాష్ కేశెట్టి ,విద్యాసాగర్, తాటి పెల్లి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు ముస్తాబైన కనుక సోమేశ్వర ఆలయం

ఇక్కడ కోనేటి స్నానం చేసినచో ఎన్ని రోగాలైనా మాటుమాయం



**మల్లాపూర్ ఫిబ్రవరి25 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో కొలువుదీరిన కనకసోమేశ్వర స్వామిని భక్తులు కొంగు బంగారంగా భావిస్తారు. ఈ దివ్యక్షేత్రానికి సుమారు 1600 సంవత్సరాల చరిత్ర ఉంది. చుట్టూ పచ్చని పొలాల మధ్య ఉన్న కొండపై స్వామి వారు కొలువుతీరారు. ఈ కొండకు ఓ ప్రత్యేకత ఉంది. ఎత్తైన కొండల మధ్య ఉన్న కోనేరు.ఏడాదంతా నిండుగా నీటితో ఉంటుంది. ఈ కోనేటిలో స్నానం చేస్తే సకల రోగాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు.ప్రతి సోమవారం స్వామివారికి అర్చకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తుంటారు. పంచామృతాలతో అభిషేకాలు చేసి సోమేశ్వరుని భక్తితో కొలుస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని... భక్తులు పెద్ద ఎత్తున సోమేశ్వర దీక్షలు స్వీకరిస్తుంటారు. ఇంతటి విశిష్టమైన కొండను దర్శించుకునేందుకు చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో హాజరవుతుంటారు. మహాశివరాత్రి సందర్భంగాఅధిక సంఖ్యలో శివ దీక్షారులు 41 రోజులు నియమ నిష్టలతో శివరాత్రి రోజ వరకు పూజలు జరిపించి స్వామివారి కృపకు పాత్రలవుతారు. బుధవారం మహాశివరాత్రి స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.గురువారం కొండకిందకు వచ్చిన భక్తులకు మహానదాన కార్యక్రమాన్ని జరిపిస్తారు. రాత్రి సమయంలో రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు శివ దీక్ష కారులునిర్వహిస్తారు.శుక్ర వారం గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంతంలో ఉరుసు ఉత్స వాలమ జరుపుకుంటారు. ఐదు రోజుల పాటు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు నీటి వసతులు, కరెంటు సమస్యలు రాత్రి సమయంలో భక్తులు కొండపై ఎక్కడానికి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

**మంథని, (జనంసాక్షి) :** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్ కోరారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందన్నారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని సూచించారు. నిరుద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మండలి సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారే ప్రశ్నించే గొంతుకగా మారుతారన్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు. బీసీ సంఘాల పేరుతో మద్దతు ప్రకటించడం ఓ డ్రామాగా మారిందన్నారు.



అన్ని రాజకీయ పార్టీల్లో బీసీలు ఉన్నారన్నారు. ఎంత మంది బీసీలతో మాట్లాడి ఆ సంఘాలు మద్దతు తెలిపాయని ప్రశ్నించారు. ఓటు హక్కు స్వేచ్ఛతో కూడుకున్నాదని, విద్యావంతులు అభ్యర్థులను చూసి, వారి గురించి తెలుసుకుని ఎవరైతే తమ గొంతుకగా మారుతారని భావిస్తారో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. విద్యావంతుల పక్షాన బిజెపి బలపరచిన అభ్యర్థులు రాజీలేని పోరాటం చేసేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి బీజేపీ అభ్యర్థులకు విద్యావంతులు అముల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జంగపెల్లి అజయ్, వడ్లకొండ తిరుపతి,బర్ల సదయ్య, పెద్దపల్లి శ్యామ్, కొమ్ము శ్రీనివాస్, ఆసం శ్రీనివాస్, మోర ప్రశాంత్, మండల సంతోష్ పాల్గొన్నారు.

# హరికృష్ణకు మద్దతుగా ప్రచారం

**ఇబ్రహీంపట్నం (జనంసాక్షి):**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి , మూలరాంపూర్,బర్దిపూర్,వేములకుర్తి గ్రామలలో మంగళవారం మాజీ సర్పంచ్ , న్యాయవాది సంఘం సాగర్,సినియర్ జర్నలిస్ట్ అంకతి భరత్ కుమార్ లు గ్రామలలోని పట్టబద్రుల ఇల్లలో వారిని కలిసి ప్రోఫెసర్ ప్రసన్న హరికృష్ణ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 27 గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస సంఖ్య 3 పైన మొదటి ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణ వేసి వారి మీద గెలిపించాలని కోరుతు కరపత్రాలు అందచేసి ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రాడ్యుయేట్ లు అరె రమేష్, మాలేపు శంకర్ ,గుమ్మల నరేష్,భూమల సాయేందర్,దుబ్బాక సురేష్,అజయ్,ప్రదీప్ కర్క,విక్రమ్,గంగయ్య, సాయికుమార్,అశోక్ తదితరులు పాల్గోన్నారు.



# బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

తంగళ్ళపల్లి (జనంసాక్షి):బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులైన అంజిరెడ్డి, కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి అన్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ సమస్యలపై ఇప్పటివరకు కొట్లాడింది ఒక బీజేపీ పార్టీ అని అన్నారు.317 జీవో విషయంలో బండి సంజయ్ జైలుకు సైతం వెళ్లారని తెలిపారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపిస్తే రానున్న రోజుల్లో నిరుద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపై కొట్లాడేందుకు ముందు వరుసలో ఉండి పోరాడుతామని వెల్లడించారు. ఆసాని రాం లింగారెడ్డి, గజభీంకార్ సంతోష్, చిందం నరేష్, బోయ రాజు, కాళీ చరణ్, కసుగంటి రాజు, సిరిసిల్ల వంశీ, నులుగొండ శ్రీనివాస్, జిందం సంతోష్, భాను,యాదగిరి, గోపి, శ్రీధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు





# నరేందర్ రెడ్డికి పట్టం కట్టాలి

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని, (జనంసాక్షి) :** కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పట్టభద్రుల ఓటర్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, సింగిల్ విండో చైర్మన్ ఎనగంటి భాస్కర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, సయ్యద్ ఇక్బాల్, అనవేన లక్ష్మీరాజ్యం, బొజ్జ సాగర్, గెల్లు లింగయ్య, చాట్ల రాయమల్లు, నక్క శంకర్, సామ్రాట్ రాజేష్, అహ్మద్, నీల రాజయ్య, మల్యాల నరేష్, మల్యాల చిన్న తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు లల్లు, మల్యాల మహేష్, పంజా సాయిరాం, తాటికొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో యూత్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**మంథని(జనంసాక్షి) :** మంథనిలో యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని కాకతీయ హై స్కూల్ లోని ఉపాధ్యాయులతో కలిసి ఈ నెల 27 వ తేదీన జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్,మంథని మండల యూత్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, కమాన్ పూర్ మండల యూత్ అధ్యక్షులు రెబల్ రాజకుమార్, రామగిరి మండల యూత్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,ముత్తారం మండల యూత్ అధ్యక్షులు వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ తోనే మానవ మనుగడ:

## ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ

**రాయికల్ (జనంసాక్షి):**జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్లిపూర్ గ్రామంలోని వాగ్దేవి విద్యాలయంలో మంగళవారం సైన్స్ పెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన పరికరాలను సందర్శనకు వచ్చిన ఉపాధ్యాయుల వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచం సైన్స్ పైనే ఆధారపడి ఉందని, అంతరిక్షంలోకి అడుగు పెట్టడం వంటి ఎన్నో పురోగతులు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే సైన్స్ పై పట్ట ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కాశీంపూర్ తల్లి కొడుకుల అనుమానాస్పద స్థితిలో మృతి

- హత్య ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు
- కోడలుపై అనుమానం వ్యక్తం చేసిన గ్రామస్తులు
- బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- విచారణ జరుపుతున్న తాండూర్ రూరల్ సీఐ నాగేష్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో తల్లి కొడుకులు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని కాశిం పూర్ గ్రామంలో జరిగింది. తాండూర్ రూరల్ సీఐ నాగేష్ ఆధ్వర్యంలో బషీరాబాద్ ఎస్సై శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం కాశంపూర్ గ్రామానికి చెందిన మాలే ఎల్లమ్మ(68) మాలే మొగులప్ప( పారిశుద్ధ్య కార్మికుడు)(38) తల్లి కొడుకులు తమ ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలియజేశారు. మృతుడు మొగులప్ప కాశీంపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం మృతుడు మొగులప్ప కొడుకు వెళ్లి తలుపులు తీసి చూడగా నాయనమ్మ తండ్రి ఇద్దరు దూలానికి ఉరి వసుకొని ఆత్మహత్య చేసుకుని విగతగా ఉన్నారు. ఈ విషయమై పక్క గదిలో ఉన్న తన తల్లి మాలే రేణుకకు తెలియ చేయడం తో విషయం గ్రామస్తులకు తెలిసింది. ఈ మేరకు గ్రామస్తులు బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. బషీరాబాద్ ఎస్ఐ శంకర్ రూరల్ సిఐ నాగేష్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలు మాలే ఎల్లమ్మ కూతురు మాలే నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బషీరాబాద్ పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా గ్రామస్తులు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసిన ప్రకారం మొగులప్ప భార్య రేణుకను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. భర్త మొగలప్ప నెలసరి జీతం కోసం భార్య రేణుక తరచు భర్త గొడవ చేసేదని గ్రామస్తులు పోలీసులు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామంలోని ఒక వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్న కారణంగానే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించడానికి దూలానికి ఉరివేసు ఉండవచ్చునని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. మొగులప్ప సున్నితమైన భాగాల దగ్గర నుంచి రక్తం కారినట్లు రక్త గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాలను తరలించి పోస్టుమార్టం అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు.

# ప్రతి ఓటర్ వద్దకు కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరు నరేందర్ రెడ్డికి మొదటి ఓటు ప్రాధాన్యత నిచ్చి గెలిపించాలని నాగిరెడ్డిపేట మండలంలోని మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బృందాలుగా ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పట్టబద్ధులకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాల గురించి వివరిస్తూ, ప్రధానంగా ఉద్యోగాల భర్తీ సమస్య గురించి నచ్చచెప్పుతూ ఓటర్లను ఓటు వేయాలని అడుగుతూ పార్టీపై మొగ్గు చూపే విధంగా ప్రచారం చేస్తున్నారు.మెల్లకుంట తండా గ్రామం సీనియర్ నాయకులు వస్త్రం నాయక్ మరియు వివిధ గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, శివకుమార్, ఫారుక్, సుధాకర్, ఇమామ్, గులాబ్ హుస్సేన్, లక్ష్మణ్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న హరికృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ప్రసన్న హరికృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కామారెడ్డి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్త, మేధావి, సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు.కార్పొరేట్, కామన్ మ్యాన్ కి జరుగుతున్న పోరాటంలో పట్టభద్రులు అందరు ఏకమై గెలిపించాలన్నారు. నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి తన 19 సంవత్సరాల సర్వీస్ ను వదులుకొని తెలంగాణ సమాజం కోసం, యువత కోసం ముందుకు వస్తున్న డాక్టర్ ప్రసన్న హరి కృష్ణని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు సతీష్, వంశీ, రాజు, రాహుల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి తక్షణ సహాయం

- లక్ష రూపాయలు అందజేత



**ముస్తాబాద్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రైతు కుటుంబానికి తక్షణ సహాయం కింద లక్ష రూపాయలను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుల బాధతో ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని దేవయ్య అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని , అతని కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందిస్తున్నామని, మంగళవారం అధికారుల చేతుల మీదుగా చనిపోయిన రైతు సతీమణి పద్మకు లక్ష రూపాయలు చెక్కు పంపిణీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రహమండలేశ్వరుడు పరమపావనుడు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** కామారెడ్డి సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో కొలువై, నవగ్రహ, అష్టదిక్పాలక, నక్షత్ర, రాశి, చతుర్వేద, ఆదిశేష, అష్టసిద్ధి, నవనిధి, చిహ్నాములతో కూడిన గ్రహమండలేశ్వర స్పటిక మహా శివలింగమును, మహాశివరాత్రి పర్వ కాలంలో, భక్తులందరూ, దర్శించి అభిషేక పూజలు, చేసుకొని కైలాస పరమపద సాయిజ్యముక్తిని, ఆనంద జీవనాన్ని పొందాలని, ప్రముఖ వేద పండితులు ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ తెలిపినారు.

# పదవతరగతి పరీక్షకేంద్రాల పరిశీలన



**రాయికల్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, ప్రాథమిక పాఠశాల తదితర పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము మంగళవారం పరిశీలించారు.ఆయా కేంద్రాల్లోని వసతులు తరగతి గదులను చూశారు సి.సి.కేమెరాల అమరిక విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా బెంచీలు తప్పని సరిగా ఉండాలని అన్నారు పరీక్షలు రాయు విద్యార్థులకు తగు వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ములస్తం గంగాధర్ ఇంచార్జీ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ ఉపాధ్యాయులు అయిత పద్మ చెరుకు మహేశ్వర శర్మ, గుండేటి తరంగిణి, ఏనుగు రజిత, కె.ప్రశాంత్ పి.రమేష్, అర్షియాఫర్వీన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్ నర్సయ్య, యల్.రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

● జిల్లా ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :**పట్టభద్రులు మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహిస్తున్నామని, 163, బీఎస్ఎస్ఎస్ ఆక్ట్, 144 సెక్షన్, అమలులో ఉన్నదని, ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ సింధుశర్మ సోమవారం వెల్లడించారు. ఈ నెల 27న జరుగు పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 54, లొకేషన్లు 27 పోలింగ్ జరుగుతుందనీ తెలిపారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందన్నారు. 8 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని. 08 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి డిఎస్పిలు 04 , సిఐలు 80, ఎస్ఐలు33, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 58, కానిస్టేబుళు 174, హోమ్ గార్డ్స్35 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 312 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, మరియు సిఐలు సర్కిల్ పరిధిలో డిఎస్పిలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని ఎస్పి తెలిపారు. సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని, అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని, ఎస్పి కోరారు. క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలి. ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని గ్రహించాలన్నారు. 163 బీఎస్ఎస్ఎస్ సెక్షన్, 144 సెక్షన్ అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయని అన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలి అన్నారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మహిపాల్ తండ్రి మంగలి పోచయ్య సోమవారం గుండె నొప్పితో మృతి చెందడంతో మంగళవారం నాగిరెడ్డిపేట మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాజీ వార్డు సభ్యుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ బూత్ పరిశీలన




**గాంధారి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం గాంధారి మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల లో పోలింగ్ బూతులను స్థానిక ఎమ్మార్వో సతీష్ రెడ్డి, ఎస్సై ఆంజనేయులు, ఆర్ ఐ ప్రదీప్, పరిశీలించడం జరిగింది. ఎన్నికలకు సంబంధించి పూర్తిస్థాయిలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇబ్బందికరమైన పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాటు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన తహసిల్దార్



**పెద్దకొడపగల్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కేంద్రం వేదికగా ఆదివారం వారియర్స్ మార్టియల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కుంఫూ కరాటే పోటీల్లో బంగారు, వెండి పతాకాలను సాధించిన విద్యార్థులను మంగళవారం తహసిల్దార్ దశరథ్ అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దశరథ్ మాట్లాడుతూ.. ఈ పోటీల్లో గెలుపొందిన మాదిరిగానే కృషి, పట్టుదలతో భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధిస్తూ పతాకాలను అందుకోవాలని, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కమల, సీనియర్ ఉపాధ్యాయులు నాగనాథ్, కుంఫూ మాస్టర్ శివప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఎక్స్పోజర్ విజిట్‌లో గాంధారి ఉన్నత పాఠశాల



**గాంధారి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** పిఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ గాంధారి మండలం నుండి 8వ, 9వ తరగతి విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా యాదాద్రి, స్వర్ణగిరి ,సిద్దిపేట్ కోమటి చెరువులను సందర్శించడం జరిగింది. చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలు సందర్శించడం వల్ల నిర్మాణ శైలి, శిల్పుల నైపుణ్యత ఆనాటి చారిత్రక విషయాలు శిలాశాసనాల ద్వారా తెలుసుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు రంగ వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. విజ్ఞానాన్ని పెంపొందించే ఈ సందర్శనలో ఉపాధ్యాయ బృందం రాజా పండిత్, మల్లేష్ ,శ్రీదేవి ,వనజ ,రాధాదేవి, చక్రధర్ ,శరణ్య ,సంగీత, జ్ఞానేశ్వర్, బాల్ రెడ్డి, నాగలక్ష్మి ,సాయిలు, విద్యార్థిని విద్యార్థులు, ఆనందంగా పాల్గొన్నారు.

## ఆరోగ్యం పోషణ, మానవాభివృద్ధిపై శిక్షణ



**పెద్దకొడపగల్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఓటీ జగదీష్.. ఆరోగ్యం పోషణ, మానవాభివృద్ధి కార్యక్రమాలపై వీఓఏ లకు, గ్రామ సంఘం ప్రతినిధులకు, ఆరోగ్య సబ్ కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏపీఎం దుప్యా, సీసీ లు స్వామీ గౌడ్, బాలాజీ, అకౌంటెంట్ రమేష్, తదితరులు ఉన్నారు.

# జుక్కల్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోదను సస్పెండ్ చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** అంగన్వాడీ టీచర్స్ ఆయాల జోలికొస్తే ఊరుకునేది లేదని, జుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ ను సస్పెండ్ చేయవలసిందేనని అంగన్వాడి పిడి ప్రమీల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ జుక్కల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోదను అక్కడి టీచర్లు ఆయాలు భరించే స్థితిలో లేరని ఆమె వేధింపులు ఆ స్థాయిలో ఉన్నాయని ఆమెను భరించలేక ఆమె మీద అనేక ఫిర్యాదులు వస్తే గతంలో మద్నూర్ సెక్టారు మరియు డోంగ్లి సెక్టార్ లో కూడా ఈమె వేధింపులు భరించలేక పనిష్మెంట్ గా అక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేశారని, ప్రస్తుతం జుక్కల్ లో కూడా ఆమె వేధింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఏకంగా 32 మంది టీచర్లు ఒక్కరోజు జీతాలు అక్రమంగా తప్పుడు పద్ధతిలో కట్ చేయడం జరిగిందని . దీనిపైన మద్నూర్ సిడిపిఓ ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదని, కావున సిఐటియూ జిల్లా కమిటీ తరఫున తప్పుడు పద్ధతులకు పాల్పడుతున్న వినోద అనేక విధాలుగా వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నది జుక్కల్ ఏ డబ్ల్యు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సస్పెండ్ చేయాలని వారి ఒక్కరోజు వేతనం ఇప్పించాలని పిడి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మీరు చర్యలు తీసుకోని ఎడల జిల్లా కలెక్టర్ కు మరియు రాష్ట్ర కమిషనర్ హైదరాబాద్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే. రాజనర్సు సిఐటియూ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తొలగించిన టోల్‌ప్లాజా కార్మికులను పనిలోకి తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** అక్రమంగా తొలగించిన బిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులను పనిలోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. చట్టవిరుద్య కార్య కార్యక్రమాలకు పాల్పడుతున్న సబ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని,బిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం తప్పదని, సోమవారం ఏసీఎల్ లేబర్ కమిషనర్ కు లెటర్ ఇవ్వడం జరిగింది బిక్నూర్ టోల్ ప్లాజాలో పనిచేస్తున్న 77 మంది కార్మికులకు సంబంధించి విధుల్లోకి తీసుకోవాలని అందులో కొంతమందిని వీధిలోకి తీసుకొని 38 మందిని మాత్రమే తొలగించడం చట్ట విరుద్ధమన్నారు. తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన భోగేశ్వర్ వ్యతిరేకంగా టోల్ ప్లాజా అరాచకాలు ప్రజలకు తెలిసే విధంగా లేనిపక్షంలో మండల స్థానిక ప్రజలను కార్మికులను ఐక్యం చేసి సిఐటియు గా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కర్యక్రంలో సిఐటియు జిల్లా నాయకులు కె రాజనర్సు, టోల్ ప్లాజా నాయకులు..కె నర్సాగౌడ్, ఎం. రాజశేఖర్,జి ప్రభాకర్. ఎన్ రాజు, పి నరేష్,.పనస నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ సెలబ్రేషన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ ఫెస్టివల్ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి డిఇఓ రాజు, ఎంఈఓ, ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు, ఈ సందర్భంగా డిఇఓ రాజు మాట్లాడుతూ గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సైన్స్ ఫెస్ట్ సెలబ్రేషన్ నిర్వహించడం జరిగిందని,చాలా ఆనందంగా ఉందని, చాలా అద్భుతమైన ప్రదర్శనలు ప్రాజెక్టులు చూయించడం జరిగిందని, ఇంత చక్కటి సైన్స్ ఫెయిర్ చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయుల తరపున విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారన్నారు. అంతేకాకుండా పాఠశాలలో 45 నిమిషాలకు ఒకసారి అన్ని క్లాసులకు బెల్లు వినిపించే విధంగా చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బాల గంగాధర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బాలగంగాధర్, బయో సైన్స్ ఉపాధ్యాయులు సుస్మిత, దయానంద్, గణిత శాస్త్రం ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, హిందీ పండితులు శ్యామ్ మరియు ఇతర ఉపాధ్యాయులు వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ప్రమాదంలో



గాయపడిన పట్టభద్రుడు స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు చివరి రోజు కరీంనగర్ జిల్లాలోని వివిధ కళాశాలలో పాఠశాలల్లోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. సమస్యల పట్ల పోరాడే వ్యక్తిత్వం తనదని ప్రతి ఒక్కరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టబదురులకు ఆరు సంవత్సరాల సేవ చేస్తానని వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తినని పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని డాక్టర్ల పర్యవేక్షణలోనే వీల్ చైర్‌లో ఉండి ప్రచారం కొనసాగిస్తున్నానని ప్రతి ఒకరు తనకు మద్దతు ఇచ్చి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఎస్ మొబైల్ స్టోర్‌లో సరికొత్త మొబైల్ వివో వి50 ప్రారంభం




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలోని టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్‌గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో వివో వి50 మొబైల్ ను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సెల్ ఇన్ ఫ్లుయెన్సర్ పావని గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మొబైల్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వివో మేనేజర్ లు పి.శ్రీకాంత్,కే. భాస్కర్ లు హాజరయ్యారు. అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో విబిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ... వివో వి50 మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ ఎన్.నరేష్ కుమార్, వికాస్ రావు, సయ్యద్ యాసిన్, శ్రీనివాస్ రెడ్డి, కే.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి**



**ఆర్మూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** నిరుద్యోగుల సమస్యలు కాంగ్రెస్ పార్టీ తోనే సుసాధ్యం అవుతుందని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పట్టభద్రులను కోరారు.ఆర్మూర్ పట్టణం పెర్కిట్ లోని పివిఆర్ హోటల్‌లో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని చెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్,పెర్కిట్ సొసైటీ చైర్మన్ భోజ రెడ్డి, కౌన్సిలర్ లు బాదాం రాజ్ కుమార్, శాల ప్రసాద్,ఆకుల రాము,బారడ్ రమేష్, మురళీధర్ రెడ్డి, నర్సారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు శెట్టిపల్లి నారాయణ, జితేందర్ రెడ్డి,చిట్టి రెడ్డి, భూపేందర్, ఫయుం,అజ్జు, రాజు భాయ్, జో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వశిష్ట కళాశాలల వార్షిక మహోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో సోమవారం వశిష్ట విద్యాసంస్థల కళాశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్ కళాశాల జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వశిష్ట కళాశాలల డైరెక్టర్లు ఆర్. హరిస్మరణ్రెడ్డి, ఏ. జనార్దన్ రెడ్డి, కే. అశోక్ రావు, ఏ. పెంటయ్య, బి . బాలాజీ రావు,. రాజేశ్వరరావు, శ్రీనివాస్, నాగరాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిల్ రెడ్డి, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనంసాక్షి కథనానికి స్పందన..

- **చెత్తను శుభ్రం చేయించిన కార్యదర్శి**


జనంసాక్షి
www.janamsakshi.org
డంపింగ్ యార్డ్‌లా వసతి గృహ పరిసరాలు..
ధాన రహదారి పక్కనే కుప్పలుగా చెత్తపోసిన వైనం.. పట్టింపులేని అధికారులు
ద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ప్పలు కుప్పలుగా చెత్త దర్శనమిస్తుంది. నిత్యం గ్రామంలో చెత్తను సేకరించడానికి ప్రభుత్వం ప్రతి ామ పంచాయతీకి ట్రాక్టర్ అందుబాటులో ఉంచింది. కానీ చెత్తను సేకరించడంలో నిర్లక్ష్యం హించడంతో బాలుర వసతి గృహ పరిసరాలలోనే సమీప కాలనీ వాసులు చెత్తను వేస్తున్నారు. సు ారు గత 45 రోజులుగా చెత్తను శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెలువడుతుంది. చెత్త వల్ల ోమల బెడద అధికమైందని వసతి గృహ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుప్పలుగా పోగైన త్తను పశువులు ఆహారంగా స్వీకరిస్తున్నాయి. దీంతో అవి కూడా అనారోగ్యం బారిన పడే అవకాశం కపోలేదు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని, మళ్లీ చెత్త వెయ్యకుండా కాలనీ ాసులకు అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. - పెద్దకొడప్గల్ (జనంసాక్షి):



**పెద్దకొడపగల్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** 'డంపింగ్ యార్డ్ లా వసతి గృహ పరిసరాలు..' అనే శీర్షికతో జనం సాక్షి దినపత్రికలో మంగళవారం ప్రచురితం అయిన కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్పందించారు. మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం పరిసరాలలో ప్రధాన రహదారి పక్కనే కుప్పలుగా చెత్త పేరుకుపోయిందని కథనం ప్రచురించగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా జనం సాక్షి పత్రికకు పలువురు ధన్యవాదాలు తెలిపారు.

# నలందలో ఘనంగా మాతృపితృ పూజోత్సవం



**ఆర్మూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఆర్మూర్ పట్టణ పరిధిలోని మామిడిపల్లి నలంద హై స్కూల్‌లో మంగళవారం 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మాతృ,పితృ పాద పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి పూజ గావించారు.విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటుందని, ఏకాగ్రతను టీవీ సెల్ ఫోన్ల పైన కాకుండా చదువు పైన ఉండే విధంగా చూడాలనేది తల్లిదండ్రుల బాధ్యత అని ముఖ్యఅతిథి మోటివేషన్ స్పీకర్ గంగ ప్రసాద్ తల్లిదండ్రులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ పిల్లలకు కుటుంబం పట్ల గౌరవం,విధేయత,వినయం విలువలు పెంపొందించడం ముఖ్యమని అన్నారు. దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రుల పాదాలను నీటితో కడిగి విద్యార్థులు నెత్తిన చల్లుకున్నారు. తల్లిదండ్రులను పిల్లలను నిండు మనసుతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం కావడానికి కారణమైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



### పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో

## శ్రీవాణి కళాశాల ముందంజ

సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేది శ్రీవాణి కళాశాలలే అని రేకులపల్లి విజయ తెలిపారు. మంగళవారం శ్రీవాణి జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం మండలంలోని నరసయ్య పల్లి విజయ ఏసి గార్డెన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన రేకులపల్లి విజయ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాల కోసం చదువుపై మక్కువ చూపించాలని సూచించారు. రాబోయే పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాల కోసం తమ యొక్క సూచనలు తప్పక పాటించాలని, రాబోయే కాలంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని స్పష్టం చేశారు. శ్రీవాణి కళాశాలలు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందున్నారని రేకులపల్లి విజయ తెలిపారు. రానున్న రోజులలో శ్రీవాణి కళాశాలలు గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ప్రణాళికలు చేపట్టనున్నట్లు తెలిపారు. 2023, 24 విద్యా సంవత్సరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. రేకులపల్లి శశాంక విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, మాజీ ప్రిన్సిపాల్ పూ రేళ్ల సదానందం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలు, తోపాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి రేకులపల్లి విజయను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కాబోయే ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డే

### ఘనంగా జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్(జనంసాక్షి):** రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డే విజయం సాధిస్తారని, ప్రజలు దాసరినే కోరుకుంటున్నారని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు స్పష్టం చేశారు. దాసరి మనోహర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, తిరుపతి,పసిడ్ల సంపత్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,బోయిని రాజ మల్లయ్య, ఆరెపల్లి సరేష్, ఆరేపల్లి రాకేష్, కాంపల్లి రాజు,కంకణాల తిరుపతి, పూరెల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సాగునీటిపై కాంగ్రెస్ మోసాలు

### నీరు విడుదల చేయకుండా పూజలు చేసి చేతులు దులుపుకున్నారు: మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : సాగునీరు విడుదలకు కాంగ్రెస్ నాయకులు పూజలు చేసి నీటిని వదలకుండా రైతులను మోసం చేశారని, కాంగ్రెస్ నాయకులు హామితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పిటిసి కార్యాలయంలో మంగళవారం మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజి కెనాల్‌లో పూజలు చేసి హంగు హార్బాటాలతో రైతులకు మేలు చేస్తామని, మల్కాపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి విడుదల చేస్తామని ఊరించి మోసం చేశారన్నారు.మండలంలోని పలు గ్రామాలలో భూగర్భ జలాలు ఎండిపోవడంతో బోర్లు ఎండిపోయే పరిస్థితి నెలకొని ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ మంత్రి కేటిఆర్ సహకారంతో



ఎండాకాలంలో ఎగువ మానేరును నీటితో నింపి మానేరు నదిలో అనేక చెక్ డ్యాంలను నింపి భూగర్భా జలాలను పరీరక్షించడం జరిగిందన్నారు. అందె శుభాష్ మాట్లాడుతూ మల్కాపేట రిజర్వాయర్ పూర్తి చేసి ట్రయల్ రన్ చేసిన ఘనతా బిఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు చెందుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా కాలువను పరిశీలించిన తర్వాత కూడా నీటిని విడుదల చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ వైఖరి తెలిసిందన్నారు. రైతుల పట్ల మొదటి నుండి ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని రైతు భరోసాను కూడా రైతులకు ఒక బిక్షం రూపంలో ఇస్తున్నారన్నారు. మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జబ్బార్, నాయకులు పందిర్ల పర్శరాములు, తిరుపతినాయక్, మందాటి రాములు పాల్గొన్నారు.



## సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు.సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని, వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్ లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్ కృష్ణప్రియ ,రాధిక, రాజశేఖర్, చారి,రఘుపతి,సాయి చరణ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే బంగారుభవిష్యత్తు

సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్ మంగళవారం ముగిసాయి. విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, అథ్లెటిక్స్ మొదలైన క్రీడాంశాల లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని,



ఆటలు ఆడటం వల్ల మానసికంగా, ఉల్లాసంగా ఉంటారన్నారు. చదువుతోపాటు క్రీడలపై మక్కువ చూపాలన్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ,సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా వీడ్కోలు సమావేశం

ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి): రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని రాచర్ల జూనియర్ కళశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పరీక్షలు సమిపిస్తున్నాయని బాగ చదువుకోని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. మంచి ఫలితాలు సాధించాలని ఉదాహరణలతో మెలుకువలు విద్యార్థులకు సూచించారు. గత విద్యాసంవత్సరంలో స్టేట్ ర్యాంక్స్, డిస్టిక్ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం వీడ్కోలు సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. శైలజ, చైర్మన్ అయిత వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్స్ ఏలూరి రాజయ్య, జయశ్రీ, మార్కెటింగ్ హెడ్ టి. శ్యాంసుందర్‌రావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్ రెడ్డి

### ఆయన జన్మదినం సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం

సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, అభివృద్ధి ప్రదాతగా నిలిచారని 9వ వార్డు మాజి కౌన్సిలర్ గొట్టం లక్ష్మి, గొట్టం స్వప్న మహేష్ కొనియాడారు. మంగళవారం దాసరి మనోహర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో దాసరి మనోహర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, పెద్దపల్లి ఎమ్మెల్యేగా తిరిగి విజయం సాధిస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దాసరి మనోహర్ రెడ్డి పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు అండగా ఉన్నాడని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టం లక్ష్మి మల్లయ్య, గొట్టం స్వప్న మహేష్, అమృతమ్మ, కొమరమ్మ, వజ్రమ్మ, వరలక్ష్మి, గొట్టం రాజు, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, మెదక్,నిజాంబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు నోముల రాజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేతగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కరపత్రాల ద్వారా కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నట్లు వారు తెలిపారు. నరేందర్ రెడ్డి విజయం సాధిస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పట్ట బధ్రులకు, నిరుద్యోగులకు, న్యాయం చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నోముల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు నోముల రాజు రెడ్డి, నోముల యుగేందర్ రెడ్డి, పొన్నం శంకరయ్య, గుడి కందుల అనిల్, ఎర్రోజు లతిరుపతి, తాంద్ర అంజయ్య, తాడూరి రమేష్, గుడి కందుల కిరణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది నంతాబాద్ కిరణ్ జీ పై గోదావరిఖని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి దురుసు గా ప్రవర్తించిన తీరును నిరసిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. శ్రీరాములు మాట్లాడుతూ న్యాయ వాదుల పట్ల దురుసు గా వ్యవహరిస్తున్న పోలీసుల పై



తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ నియాజ్

సుల్తానాబాద్,ఫిబ్రవరి 25(జనంసాక్షి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం మున్సిపల్ కమిషనర్ నియాజ్, ఎంపీడీవో దివ్యదర్శన రావు, తాసిల్దార్ రామచంద్రరావు పరిశీలించారు. సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

